క్లుప్తంగా

రైతు బిడ్డకు జడ్జి ఉద్యోగం



మమతారెడ్డి

అనంతపురం: గార్లదిన్నె మండలం రామదాసుపేటకు చెందిన సర్వేశ్వరరెడ్డి, మహాలక్ష్మి దంపతుల కుమార్తె మమతారెడ్డి... జడ్జి పోస్టుకు అర్హత సాధించారు. జూనియర్ సివిల్ జడ్జి ఉద్యోగానికి సంబంధించి నిర్వహించిన పరీక్షల్లో ఈ ఏడాది మార్చిలో ఫలితాలు వెలువడిన విషయం తెలిసిందే. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 32వ ర్యాంక్‌ను మమతారెడ్డి దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆమెకు తెలంగాణలోని నాగర్‌కర్నూలులో జూనియర్ సివిల్ జడ్జిగా పోస్టింగ్ కల్పించారు. కాగా, అనంతపురంలోనే ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న ఆమె ఎస్కేయూ క్యాంపస్‌లోని పీజీ కళాశాలలో ఎల్‌ఎల్‌ఎం చదివారు. సీనియర్ న్యాయవాది కేఎల్‌ఎన్ ప్రసాద్ వద్ద జూనియర్‌గా పనిచేస్తూనే జడ్జి ఉద్యోగ ఎంపిక పరీక్షకు సన్నద్ధమయ్యారు. తల్లిదండ్రులతో పాటు భర్త తరుణ్‌కుమార్‌రెడ్డి, అత్త, మామ సహకారంతోనే నేడు ఈ స్థానానికి తాను చేరుకున్నట్లుగా 'సాక్షి'తో ఆమె సగర్వంగా పేర్కొన్నారు. పుస్తకాలు సైతం కొనుక్కోలేని నిరుపేద విద్యార్థులకు తన మొదటి జీతాన్ని అందజేస్తున్నట్లు వివరించారు.

లోకేష్ కుటుంబానికి ఆర్థిక సాయం



శ్రీలతకు చెక్కు అందిస్తున్న నాయకులు

గుంతకల్లు: ఇటీవల అనంతపురం సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డీజిల్ షెడ్డు టెక్నీషియన్ లోకేష్ కుటుంబానికి దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ గుంతకల్లు డివిజన్ నాయకులు అండగా నిలిచారు. యూనియన్ గుంతకల్లు డివిజన్ ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్ పెనుకొండ మండలం గుట్టూరులో ఉన్న లోకేష్ ఇంటికి వెళ్లి అతడి భార్య శ్రీలతకు రూ.2 లక్షల చెక్కు అందజేశారు. యూనియన్ గుంతకల్లు డివిజన్ కోశాధికారి శ్రీనివాసశర్మ, ఏడీఎస్ నారాయణ, నాయకులు రామాంజిరెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం



సమస్య తెలుసుకుంటున్న సాయి ప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి: సంక్షేమ పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం చుక్కలూరులో పర్యటించారు. ప్రతి గడపకు తిరుగుతూ గ్రామస్తులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. జెడ్పీటీసీ రమణమ్మ, సర్పంచ్ లలిత కుమారి, ఎంపీటీసీ మేరీ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పల్లె నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, రామచంద్ర, శ్రీరంగ, విజయకాంత్‌రెడ్డి, విశ్వనాథ, రాజారాం, హోటల్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

విత్తన నాణ్యత లేకుంటే చర్యలు

శింగనమల: విత్తనాలు నాణ్యత లేకుంటే చర్యలు తీసుకుంటామని ఏజెన్సీ నిర్వాహకులను జిల్లా వ్యవసాయాధికారి (డీఏఓ) ఉమామహేశ్వరి హెచ్చరించారు. శింగనమల మండలం లోలూరు వద్ద ఉన్న సాయి సీడ్స్‌ను శనివారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. విత్తన పప్పుశనగ ప్రాసెసింగ్, నాణ్యత, మొలక శాతాన్ని పరిశీలించారు. లైసెన్స్, రికార్డులు తనిఖీ చేశారు. ఇప్పటి వరకూ 643 క్వింటాళ్ల విత్తన ప్రాసెసింగ్ జరిగిందని, ఇందులో 200 క్వింటాళ్లను ఆర్బీకేలకు పంపినట్లు ఆమెకు సాయి సీడ్స్ సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా ఆమె వెంట టెక్నికల్ ఏఓ రాకేష్, ఏఓ అన్వేష్ ఉన్నారు.

క్రికెటర్ అనూషకు సన్మానం



అనూషను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: నార్పల మండలం బండ్లపల్లికి చెందిన క్రికెటర్ బారెడ్డి అనూషను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అనూషకు ఎమ్మెల్యే సూచించారు. ఇందుకు తన సహకారం ఉంటుందన్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

గుంతకల్లు రూరల్: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. బీకేఎస్‌లో డీటీ పని చేస్తున్న ఆయన పదోన్నతిపై ఇక్కడికొచ్చారు.

ఆరోగ్య సురక్షతో పేదలకు భరోసా

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



యల్లనూరు: గుండె పరీక్ష చేస్తున్న డాక్టర్





శిరివరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వంకరాజుకాలువలో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

గార్లదిన్నె: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఆరోగ్య భరోసా కల్పిస్తున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శనివారం శిరివరం వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 5.30 కోట్ల మంది ప్రజలకు వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా వైద్యం అందిస్తున్నామన్నారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తారన్నారు. మొత్తం 137 మంది హాజరు కాగా అందరికి స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ కిరణ్‌కుమార్, లక్ష్మీపతి నాయక్, పీహెచ్‌సీ డాక్టర్లు షమీన్‌తాజ్, గౌతమి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పెద్దపప్పూరు: అమ్మలదిన్నె సచివాలయంలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాన్ని ఎంపీపీ వెంకటరామిరెడ్డి (రామయ్య) శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా దాదాపు 257 మంది డా.కళ్యాణ్ కుమార్ పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులు పంపిణీ చేశారు.

యల్లనూరు: నిట్టూరు సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేములపల్లి, మేడికుర్తి, నిట్టూరుకు చెందిన 428 మందికి వైద్యాధికారులు లోకేష్‌కుమార్, శివసాయి, సాయినాగశ్రీ, అమర్ మహేష్, నాగరాజు, గోపాల్ వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులు పంపిణీ చేశారు.

యాడికి: స్థానిక నం:1 గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు ప్రారంభించారు. ఈసందర్భంగా గైనకాలజిస్టు లక్ష్మీ సంధ్య, జనరల్ సర్జన్ ఇంజుమామ్, కంటి వైద్య నిపుణుడు మధుసూదన్‌రాజు వైద్యులు శ్రీరాంకుమార్, దేవరాజన్ తదితరులు 400 మందికి వైద్యపరీక్షలు నిర్వహించడంతోపాటు మందులు పంపిణీ చేశారు.

నార్పల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తుందని రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ నిట్టురూ రఘునాథ్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ పేర్కొన్నారు. నాయనపల్లిలో సర్పంచు మల్లేశ్వరి, ఎంపీటీసీ పుష్పలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్యులు 268 మందికి వైద్య పరీక్షలు చేశారు.

పుట్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలందరికీ రక్ష అని శింగనమల మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ భూమిరెడ్డి సునీతమ్మ అన్నారు. శనివారం తక్కళ్లపల్లిలో జగన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామంలోని 284 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 19 మందికి శస్త్ర చికిత్సలకు సిఫార్సు చేసినట్లు వైద్యాధికారి శ్రీవాణి తెలిపారు.

బుక్కరాయసముద్రం: రేకులకుంటలో సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. వైద్యులు 321 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, స్పెషలాఫీసర్ శ్రీదేవి, ఎంపీడీఓ తేజోత్స్న పాల్గొన్నారు.

పామిడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు ఓ వరమని జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. శనివారం వంకరాజుకాలువ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. పౌష్టికాహారన ప్రదర్శనను పరిశీలించారు. అనంతరం ఎద్దులపల్లి వైద్యాధికారి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ ఎల్ శోభారాణి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, తహసీల్దార్ ఆర్‌వీ సునితబాయి, ఈఓఆర్డీ బీవీ శశికళ పాల్గొన్నారు.



శింగనమలలో బీపీ చెక్ చేస్తున్న వైద్యుడు



తాడిపత్రిలో రక్త పరీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

ఓల్డ్ మున్సిపల్ కార్యాలయంలో..



గుత్తి: రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

గుత్తి: ఓల్డ్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్ పర్సన్లు వరలక్ష్మి, పద్మలత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. మున్సిపాలిటీలోని 6,7,8,9,10,12 వార్డు సచివాలయాల పరిధిలోని ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. స్పెషలిస్టు వైద్యులు పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులు పంపిణీ చేశారు. నవంబర్ 15 వరకూ కార్యక్రమం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. కమిషనర్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి సూచించారు. పి.ఎర్రగుడి గ్రామంలో సర్పంచ్ మోటా పాపన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాన్ని ఎంపీపీ శనివారం ప్రారంభించారు. అనంతరం జగనన్న సురక్ష హెల్త్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీఓ శివాజీరెడ్డి, సచివాలయాల రూరల్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు డైరెక్టర్ మోటా నగేష్, వైద్యులు సందీప్‌యాదవ్, దేవేంద్రనాయక్, విష్ణుమూర్తి, సాయిరాం, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

పైసా ఖర్చు లేకుండా వైద్యసేవలు

గుంతకల్లుటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పైసా ఖర్చు లేకుండా ఆరోగ్య భరోసా కల్పిస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్ తెలిపారు. శనివారం పట్టణంలోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం(మెగా హెల్త్‌క్యాంప్)ను ఏర్పాటు చేశారు. చిన్నపిల్లలు, స్త్రీ, జనరల్ ఫిజీషియన్, కంటి తదితర స్పెషలిస్ట్ వైద్యులు సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. బీపీ, షుగర్, హెచ్‌బీ, యూరిన్, డెంగీ, మలేరియా తదితర వైద్యపరీక్షలు చేపట్టారు. దీర్ఘకాలిక వ్యాధులు, గుండె, తదితర జబ్బులతో బాధపడుతున్న వారికి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించనున్నట్లు వైద్యులు తెలియజేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేసి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న ఏకైక సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి వారు స్పష్టం చేశారు. కాలనీలోని గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. జిల్లా ప్రాజెక్టు మానటరింగ్ అధికారి డాక్టర్ చెన్నకేశవులు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, ఎంఈ గురప్పయాదవ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి,స్పెషలిస్ట్ వైద్యులు శివాణి, శ్రీనివాసులు, ఉమా, అరుణ, ఆర్ఓ నాసిర్‌హుసేన్, కౌన్సిలర్లు కెవి. నాగరత్న, రంగమ్మ, వార్డు ఇన్‌ఛార్జ్‌లు గోపి, ఎల్లప్ప, హరినాథరెడ్డి పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

గుంతకల్లు రూరల్: ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతీరెడ్డి పేర్కొన్నారు. కసాపురంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా 392 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మైమూన్‌బీ, ఎంపీడీఓ వెంకటరమణప్ప, ఈవోఆర్డీ శ్రీనివాసులు, మండల మెడికల్ ఆఫీసర్ నవీన్ కుమార్ బాబు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. శనివారం శింగనమల సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశారన్నారు. నాడు-నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరించి, ఎన్నో వైద్య సదుపాయాలు కల్పించారన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా స్పెషలిస్టు వైద్యులతో వైద్యం అందిస్తారన్నారు. డాక్టర్.ఫిర్దోస్, డాక్టర్.టిప్పుహుసేన్, డాక్టర్. తాజ్‌మాల్ హుసేన్, డాక్టర్. అన్నయ్య, డాక్టర్. రమణనాయక్, వారి సిబ్బంది వైద్య సేవలందించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, జెడ్పీటీసీ కంచిరెడ్డి సుధ, నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, వైస్ ఎంపీపీ విజయ, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు అశోక్, చెన్నకేశవులు, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్వీ నారాయణ పాల్గొన్నారు.

పేదలకు ఆరోగ్య సురక్ష వరం



రోగులకు కేస్ షీట్ అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరంలా మారిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శనివారం తాడిపత్రి ఎంఈఓ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. వైద్యులు లావణ్యకుమారి, సుమన్, అజ్రా ఎజ్దాని, సౌజన్య తదితరులు గన్నెవారిపల్లి-1 సచివాలయ పరిధిలోని దాదాపు 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుంటారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యం ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తారన్నారు. ఎమ్మెల్యే అంతకు ముందు అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను ప్రారంభించారు. ఎంపీడీఓ రంగారావు, ఈఓఆర్డీ జిలాన్‌బాషా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, హెల్త్ సూపర్‌వైజర్లు శాంతమ్మ, నారాయణ, కృష్ణమోహన్, ఎంపీహెచ్ఈఓలు సూర్యనారాయణ, బాల నరసింహులు, ఎంహెచ్‌పీ వరలక్ష్మి పాల్గొన్నారు.

తాడిపత్రిలో...

శ్రీనివాసపురంలోని పీహెచ్‌సీలో శనివారం మున్సిపల్ కమిషనర్ జి.రవి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికే 'గడప గడపకూ'



ఎం.కొత్తూరులో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె: ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శనివారం ఎం.కొత్తూరులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే గ్రామంలోని చౌడేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి ముంటిమడుగు, ఎం.కొత్తపల్లి, శిరివరం, అంకంపేట, గుడ్డాలపల్లి, రామ్‌దాస్‌పేట గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడంతోపాటు సంక్షేమ లబ్ధిని వివరించారు. మండల స్పెషల్ ఆఫీసర్ శాంతి, తహసీల్దార్ ఉషారాణి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌రెడ్డి, జంబులదిన్నె సొసైటీ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర పాలిఏకరి కార్పొరేషన్ డైరెక్టర్ పరంధామ, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నాయకులు రంగారెడ్డి, వెంకటన్న, తిరుపాల్, నాగ, కొండయ్య, సుబ్బరాయుడు, రామాంజనేయులు, నారాయణ, భాస్కర్, హనుమంతరెడ్డి, మోహన్‌రెడ్డి, కేశవాపురం సర్పంచు రామాంజనేయులు, అమర్‌నాథ్‌రెడ్డి, బాలిరెడ్డి, శంకర్‌రెడ్డి,నాగేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంతో ప్రజారోగ్యం

గుంతకల్లు రూరల్: సంపూర్ణ పారిశుధ్యంతో ప్రజారోగ్యం కాపాడొచ్చని ఎంపీడీఓ వెంకటరమణప్ప పేర్కొన్నారు. శనివారం కసాపురంలో పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు, అధికారులు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈఓఆర్డీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికడదాం

పుట్లూరు: బాల్య వివాహాలను అరికడదామని శనగలగూడూరు సర్పంచ్ రమాదేవి అన్నారు. శనివారం గ్రామ సచివాలయంలో మహిళలకు బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించారు. న్యాయవాది భాస్కర్ రెడ్డి బాల్య వివాహాలు చేస్తే పడే శిక్షలను తెలియజేశారు.

రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

పెద్దవడుగూరు: రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీఓ రవీంద్ర, ఏడీ రూప్లానాయక్ పేర్కొన్నారు. శనివారం లక్ష్మంపల్లి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ రీసర్వే పనులపై అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. రీ సర్వే సమయంలో రైతులు పడుతున్న ఇబ్బందులను గురించి అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే సమయంలో ఎలాంటి మ్యుటేషన్‌లు జరిగేవి కావని, ప్రస్తుతం వాటికి అవకాశం కల్పించిందన్నారు. డీటీ వెంకటేశ్వరమ్మ, ఆర్‌ఐ శ్రీనివాసులు, మండల సర్వేయర్ ఆయేషా సిద్దిక్ పాల్గొన్నారు.

ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేయండి



ఆసుపత్రి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: వంద పడకల ఆస్పత్రి నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రిలో రూ.24 కోట్లతో నిర్మిస్తున్న వందల పడకల ఆసుపత్రి నిర్మాణాలను శనివారం ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల్లో ఎటువంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఇప్పటికే 75 శాతం నిర్మాణం పూర్తయిందని, మిగిలిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లు తెలిపారు. నిర్మాణ పనులు నత్తనడకన సాగితే సహించబోనని వీలైనంత త్వరగా ఆసుపత్రిని రోగులకు అందుబాటులోకి తెచ్చేలా చూడాలని ఎమ్మెల్యే వారిని ఆదేశించారు. ఆసుపత్రి సూరింటెండెంట్ రామలక్ష్మి, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు ఉన్నారు.

అక్కమ్మ గుడి స్థలానికి పొజిషన్ పత్రం అందజేత

తాడిపత్రి: సజ్జలదిన్నెలోని అక్కమ్మ ఆలయానికి పొజిషన్ సర్టిఫికెట్‌ను ఆలయ కమిటీ సభ్యులకు శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అందజేశారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె నాగరాజు, సర్పంచ్ నీరజ ఆలయానికి స్థల కేటాయింపుపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే అక్కమ్మ ఆలయానికి చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమి 1.35 ఎకరాలకు పొజిషన్ సర్టిఫికెట్‌ను మంజూరు చేయించి, పత్రాన్ని ఆలయ సభ్యులు కొండారెడ్డి, శేఖర్‌రెడ్డి, అంకిరెడ్డికి అందజేశారు.

సంక్షిప్త సమాచారం

నేడు సాంబశివారెడ్డి పర్యటన

బుక్కరాయసముద్రం: నీలారెడ్డిపల్లి, కొర్రపాడులో ఆదివారం ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పర్యటించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

హుండీ కానుకల లెక్కింపు

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని కొండ మీద వెంకటరమణస్వామి ఆలయంలో శనివారం హుండీ కానుకలను లెక్కించారు. ఆరు నెలలకు గాను రూ.3,66,616 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ సాకే రమేష్‌బాబు తెలిపారు.

జూదరుల అరెస్ట్

గుంతకల్లుటౌన్: పట్టణంలోని మోదినాబాద్‌లో శనివారం పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య తెలిపారు. వారి నుంచి రూ.15,260 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

శౌర్య జాగరణ యాత్ర ప్రారంభం

గుంతకల్లు రూరల్: వీహెచ్‌పీ, భజరంగదళ్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ యాత్రం శనివారం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ప్రారంభమైంది. ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సహ సంఘచాలక్ సత్రసాల జగదీష్ గుప్త, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూ హక్కు పత్రాల పంపిణీ

యాడికి: కుందనకోట గ్రామంలో శనివారం రైతులకు భూహక్కు పత్రాలను గుడిపాడు సర్పంచు దండు సావిత్రి పంపిణీ చేశారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రీ సర్వే చేపట్టిందన్నారు. మొత్తం 250 మందికి భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. వీఆర్వో భీమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి విరాళం

పామిడి: పట్టణంలో విశాల ఫెర్రర్ వికలాంగ మండల సమాఖ్య భవన నిర్మాణానికి వీఆర్వో తలారి రవికాంత్ శనివారం రూ.10 వేలు విరాళం అందించారు. సమాఖ్య నాయకుడు కేశవాచారి, సభ్యులు నరసింహులు, కుమార్, సర్వేష్, శివన్న, ప్రకాష్, తిరుపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

పెద్దవడుగూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలను త్రిసభ్య కమిటీ సభ్యులైన ఎంఈఓ రాముడు, పెద్దవడుగూరు, లక్ష్మంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌బాబు, హరినాథ్ పరిశీలించారు. తరగతి గదుల స్థితి, మౌళిక వసతులను పరిశీలించారు.

పుట్లూరు: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను శనివారం త్రిసభ్య కమిటీ సభ్యులు తనిఖీ చేశారు. ఎంఈఓ శ్రీదేవి, హెచ్‌ఎంలు విజయలక్ష్మి, చౌడేశ్వరప్రసాద్ పాఠశాల భవనాల పరిస్థితిని పరిశీంచారు.

ధాబాల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

తాడిపత్రి అర్బన్: ధాబాలు, హోటళ్లలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ సిఎం.గంగయ్య హెచ్చరించారు. ధాబా, హోటళ్ల నిర్వాహకులతో శనివారం సాయంత్రం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ధాబాలో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీఐలు హమీద్‌ఖాన్, లక్ష్మీకాంత్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఎస్‌ఐలు గౌస్, శ్రీనివాసులు, గురుప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

కిరాతకులను కఠినంగా శిక్షించాలి

గుంతకల్లుటౌన్: చిత్తూరు జిల్లా పెనుమూరులో వడ్డెర కులానికి చెందిన టి.భవ్యశ్రీ అనే బాలికపై లైంగిక దాడికి పాల్పడి హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వడ్డెర సంఘం పట్టణ నాయకులు పెండేకల్లు వెంకటేశు, సుబ్బరాయుడు, మంజుల వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం రాత్రి మెయిన్‌రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. బాలిక ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. నాయకులు తిమ్మప్ప, ఆదినారాయణ, రమేష్, ప్రభాకర్, హరి, క్రిష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.